# జేత్వాన్ బుద్ధ విహార్ లో గాడ్గే బాబా, బీమా భాయ్ వర్ధంతి

**వాంకిడి,డిసెంబర్ 20(ప్రజా జ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శనివారం స్వచ్ఛ భారత్ పితామహుడు వాగ్గేయ కారుడు సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి,అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తల్లి భీమ బాయ్ 139వ వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుద్ధ వందన చేసి వారి గత స్మృతులను గుర్తు చేసుకొన్నారు.గాడ్గే బాబా తనంజీవితంలో స్వచ్ఛత కు పెద్ద పీట వేయగా,భీమబాయి అంబేద్కర్ని చదివించడంలో చేసిన కృషి నేటికి ఆదర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహామత్మ జ్యోతి రావు పూలే ల తర్వాత గాడ్గే బాబా ను అభివర్ణిస్తారని ఆయన అన్నారు. గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తినీ భారత దేశానికి అందించిన భీమ బాయి నేటి తల్లులకు ఆదర్శమని అన్నారు.




ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 21-12-2025 | పేజీలు: 16


# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- తెలియని అప్లికేషన్ లో అన్ని అనుమతులను ఇవ్వరాదు
- సైబర్ నేరాలకు ఆతిథ్యమవుతున్న థర్డ్ పార్టీ అప్లికేషన్ లు
- డాటా చోరీ, బ్లాక్మెయిలింగ్, మొబైల్ హ్యాకింగ్, సోషల్ మీడియా హాకింగ్ కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు
- సైబర్ నేరాలకు వెంటనే 1930 కు సంప్రదించాలి
- ఈవారం జిల్లాలో 22 ఫిర్యాదు లు నమోదు
- "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అ వగాహన కార్యక్రమాలు
- ఏఐ వీడియో మెసేజెస్, సోష ల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రా డ్, ఫేక్ కాల్స్, బ్లాక్ మియిలిం గ్, డిజిటల్ అరెస్ట్ లాంటి నూ తన సైబర్ నేరాలు
- సైబర్ బృందం చే పోస్టర్ల ఆవిష్కరణ



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)**

భారతదేశంలో సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమా య కులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్ర మత్తతో వ్యవహరించాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలియజేశారు. అప్రమత్త తోనే అవ గాహనతోనే సై బర్ నేరాలకు అడ్డుకట్ట వేయ గల మని జిల్లాలోని సైబర్ బృందా లచే "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పే రుతో ప్రతి పోలీస్ స్టేషన్లో వారిగా

2లో

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం బడ్జెట్‌ను కేటాయింపు

- ఉత్తర్వులను జారీ చేసిన సింగరేణి యాజమాన్యం
- గతం లో కంటే బడ్జెట్ ను తగ్గించి కొత్త పెట్టడం సరికాదని కార్మిక సంఘాల ఆగ్రహం



10లో

# ప్రజలచే ఎన్నికైన మొట్లగూడ దిగిడా,రాంపూర్ గ్రామసర్పంచ్‌లు కనక శకుంతలా,కొౌరి రాజలింగు,బిక్కామయ్యలను

- పూలదండలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- మొట్లగూడ,రాంపూర్ దిగడ గ్రామల రూపురేఖలు మారుస్తాం, గ్రామల అభివృద్దే ముఖ్యలక్ష్యం
- ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కు మనస్పూర్తిగా కృతజ్ఞతలు

10లో

# జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 58 నుండి 60 సర్పంచ్ స్థానాలు గెలుపొం దాం.3 మేజర్ గ్రామపంచా యతీలు బిజెపి కైవాసం

- నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు స్వీట్లతో శుభాకాంక్షలు
- రానున్న ఎంపిటిసి/ జెడ్పీటిసి ఎన్నికల్లో బిజెపిపార్టీ అభ్యర్థుల తో సత్తా చాటుతాం జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం



11లో

# భైంసాలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు





## పుణ్య పాపరూప కర్మలు చేసినవారు తప్పకుండా అనుభవించి తీరవలసిందే

### తిరుప్పావై దివ్య ప్రభంధ ప్రవచకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 20 ,( ప్రజాజ్యోతి ):** పవిత్ర ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా బైంసా పట్టణంలో గల పద్మావతి నగర్ కాలనీలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా తిరుప్పావై ప్రవచనాలు నడుస్తున్నవి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు ఉదయమే భక్తులు చలిని సైతం లెక్కచేయకుండా వచ్చి స్వామిని దర్శించి ప్రవచనాలను వింటున్నారు. ధనుర్మాసంలో 5వ రోజు తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్య పురుషులైన శ్రీమాన్ వీరవెల్లి శ్రీనివాస రాఘవా చార్యుల శిష్యులైన ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ తిరుప్పావై ప్రబంధ ప్రవచనాన్ని ఇస్తూ కర్మను గురించి మానవులు తాము చేసిన కర్మ వారు తప్పక అనుభవించి తీరవల సిందేనని చెప్పారు. మానవుడిగా జన్మించిన పరమాత్ముడైన శ్రీరాముడికి పట్టాభిషేక సమయంలో తొలుత విఘ్నములు వచ్చినవి అని ఉదహరించారు పుణ్య కర్మలు ఎక్కువగా చేస్తే పాపకర్మలు నశిస్తాయి అంటే అది పొరపాటేనని రెండు కర్మలను తప్పకుండా పొందవలసిందేనని సూచించారు. తిరుప్పావై లో గోదాదేవి ప్రారంభించిన ధనుర్మాస వ్రతంలో గోపికలకు సూచించిన విధానాలను ఆచార్య కళ్యాణ్ కండ్లకు కట్టినట్లుగా వివరణాత్మకంగా తెలియజేశారు. భగవంతుని నామాన్ని మనసులో నిలుపుకొని ముందుకు వెళ్ళినట్లయితే ఏ కష్టాన్నైనా సులభంగా ఎదుర్కోవచ్చని తెలియజేశారు. నోరారా శ్రీమన్నారాయణ నామాన్ని ధ్యానించినచో సంచిత, అగామి పాపములన్నీ అగ్నిలో పడిన దూది వలె భస్మం అయిపోతాయని ఆచార్యులు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సాదుల నారాయణ ,బచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ధనుర్మాసంలో ఆలయంలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై దేవదేవుడైన గోదా, శ్రీనివాసుని కరుణాకటాక్షములు పొందాలని తెలియజేశారు. ప్రతిరోజు ఆలయానికి విశేష సంఖ్యలో వచ్చేభక్తులకు ఆలయ అర్చకులు శ్రీపాదాచార్యులు కట్టే కల్యాణాచార్యులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనములు తెలియజేశారు.

# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్ర మ త్తంగా ఉండాలి

అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. శని వారం జిల్లా పోలీసు ముఖ్య కా ర్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నే రగా ళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపో తున్న సంద ర్భాలపై వివ రణ ను అందించారు. సైబర్ నేరాని కి గురైన వెంటనే 1930 కు సం ప్ర దించాలని, లేదా సైబర్ క్రై మ్ వెబ్సైట్ లో తమ ఫి ర్యాదు లను నమోదు చేయాలని తెలి పారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంట లోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశా లు ఎక్కువగా ఉన్నాయని తె లిపారు. సమాజంలో ముఖ్యం గా థర్డ్ పార్టీ అప్లికేషన్లను విని యోగిస్తూ మొబైల్ ఫోన్ లో వాటికి పూర్తిగా అనుమతుల ను ఇవ్వడం వల్ల మొబైల్ ఫో న్ డాటా అనేది చోరీ కి గురవు తుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పాల్పడే అవ కాశం ఉన్నందున థర్డ్ పార్టీ అ ప్లికేషన్లు వినియోగాన్ని నిరో ధించాలన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసు కోకుండా ఉండాలని తెలిపా రు. ఈ అప్లికేషన్లలో ముఖ్యం గా లోన్ ఆప్స్, ఏపీకె ఫైల్స్ ఉం టా యని తెలిపారు. అదేవిధం గా సోషల్ మీడియా నందు జా బ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హొం, ఇన్వె స్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఏ ఐ ఆధారిత వీడియో మెసేజ్ లతో సందేశాలతో కూడిన ఫ్రా డ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమా జంలో ప్రస్తుతం చలామణిలో ఉ న్న నేరాలు వీటిని వల్ల అప్ర మత్తంగా ఉండాలనితెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అ మాయ కులను, యువతను, విద్యార్థు లను, నిరుద్యోగులను మోసం చేస్తుంటారని తెలిపారు. శని వారం పోలీసు ముఖ్య కార్యా లయం నందు జిల్లా సైబర్ బృం దం "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహనతో ఉన్నటువంటి పోస్టర్లను ఆవిష్కరించారు. సమాజంలో అధికారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అ ధికారి పేరుతో డబ్బులు పంపా లనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎ లాంటి వాటిని నమ్మకుండా నిర్భయంగా పోలీసు యంత్రాం గాన్ని సంప్రదించాలని తెలిపారు.

**జిల్లాలో నమోదైన పలు సైబర్ క్రైమ్ వివరాలు**

థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియో గం ద్వారా ఒక వ్యక్తి యొక్క వాట్సప్ హ్యాకింగ్ కి గురై తన వాట్సఅప్ ద్వారా ఇతరులకు అత్యవసర పరిస్థితి అని చెప్పి 40 వేల రూపాయలను ఫైబర్ నేరగాళ్లు తస్కరించారు. నేను 5 వేలకు బదులుగా 50 వేల రూపాయల ను పంపాను అం టూ ఫైబర్ నేరగాళ్లు సరికొత్త మోసం ద్వారా బాధితులను మోసం చేస్తున్నారు.లోన్ ఆప్స థర్డ్ పార్టీ ఆప్స ద్వారా వ్యక్తి గ త డాటా చోరీకి గురవుతుం ద ని దాని ద్వారా బ్లాక్ మెయి లింగ్ కి పాల్పడ్డ ఒక బాధితుని ఫిర్యాదు వన్ టౌన్ పోలీస్ స్టేష న్ లో అందిందని తెలిపారు. ఇన్ స్టాగ్రామ్ లో నకిలీ వె బ్సై ట్ ద్వారా దుస్తులను కొను గో లు చేసిన బాధితురాలు 3,50 0 రూపాయలను నష్టపోయింది. ఈ కార్యక్రమంలో పరిపాలన ఏఎస్పి పి మౌనిక, సైబర్ క్రైమ్ బృంద సభ్యులు ఎఎస్ఐ సురేందర్, ఏసుదాస్, ఆహత్, శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ శాఖల విభాగాల్లో గల పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 20 ,( ప్రజాజ్యోతి ):** ఇంజనీరింగ్ శాఖల విభాగాల్లో పురోగతిలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్మాణంలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల వారిగా అనుమతులు లభించిన, పనులు ప్రారంభించిన, చివరి దశకు చేరిన, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులు ప్రారంభించి సమయానికి పూర్తిచేయాలని తెలిపారు. పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా ప్రజలకు ఆయా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాల అదనపు తరగతులు, మరమ్మత్తుల పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నీటిపారుదల శాఖ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తుల వంటి పనులను కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. చేపట్టిన పనులన్నింటినీ నాణ్యవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ నివేదికలను అందిస్తూ ఉండాలని అన్నారు. పనులు పూర్తయిన వాటిని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ప్రోటోకాల్ పాటిస్తూ, ఈ ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదలకు కారణం అవుతున్న భారీ వాహనాలు.

**మావాలా డిసెంబర్ 20 (ప్రజ్యాజ్యోతి ) :** ఆదిలాబాద్ జిల్లా మావాలా గ్రామ పరిధిలో గల 44 నలపై నాలుగోవా జాతీయ రహదారి పై భారీ వాహనాలు స్వేరా విహారం చేస్తున్నాయ్, రోడ్డు రావణా శాఖ కళ్ళు కప్పి తమిళనాడు రాష్ట్రనికి చెందిన లారీలు పరిమితికి మించి భారీగా సరుకులు రవాణా చేస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తు డ్రైవర్లు వాహనాలు నడిపిస్తున్నారు దాదాపుగా మూడు నుండి నాలుగు లారీలు ఆలా రహదారి పై రెండు నుండి మూడు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ అంతరాయం జరుగుతు ఉండటం వల్ల జాతీయ రహదారి పెట్రోలింగ్ వాహన సిబ్బంది కొంత మేరకు ట్రాఫిక్ సరి చేయగలిగారు. అధిక సరుకులు రవాణా చేయడం వలన మూలమలుపుల వద్ద వాహనాలు బోల్తాపడి ప్రాణ నష్టం వాటిలుతుందని జాతీయ రహదారి పెట్రోలింగ్ సిబ్బంది తెలిపారు.



# సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాల నివారణ

- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు- 2026 ను విజయవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 20 ,( ప్రజాజ్యోతి ):** సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డిజి మహేష్ భగవత్ లతో కలిసి హైదరాబాద్ నుంచి రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కలుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధికారులను, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని పేర్కొన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. రహదారులపై తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ, తగు రక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు. ఈ వీసీ లో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ కేవలం నెల రోజులకే పరిమితం కాకుండా, అనునిత్యం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సగటున రోజుకు 18 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్, సురక్షిత డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించగలుగుతాము అని అన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థుల్లో రహదారి నియమాల పట్ల అవగాహన కలిగేలా వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, రక్షణ చర్యలు, సూచికలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని వివరించారు. పట్టణంలో ప్రధాన కూడళ్ళు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రదేశాలలో ప్రమాదాలు నివారించేలా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి లేని వాహనాలను గుర్తించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరచూ రహదారి ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో రక్షణ చర్యలు సూచికలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. అనుకోకుండా రోడ్డు ప్రమాదాలకు గురై, ఆసుపత్రిలో చేరిన వారికి వెంటనే మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా అయ్యప్ప అరట్టోత్సవం



**ఖానాపూర్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి ):** కలియుగ ఆరాధ్య దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం గంగాస్త్రాన జాతరనిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఘనంగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంప్రాంగణం నుండి పల్లకిలో పట్టణంలోని విద్యానగర్ మీదుగా పద్మావతి నగర్, శాంతినగర్, చౌరస్తా ద్వారా శివాజీ నగర్ సాయి నగర్,శ్రీరామ్ నగర్ మీదుగా గోదావరి వరకు అయ్యప్ప స్వామి దీక్షాపరులు పల్లకిలో స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అత్యంత వైభవంగా మేళా తాళాలతో ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణం లో ని వాడవాడ ల హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది పవిత్ర ఉత్తరవాహిని గోదావరి గౌతమి నది తీరంలో శాస్త్ర యుక్తంగా ఉత్సావ విగ్రానికి స్నానాలను గురు స్వామి పిస్పాటి పాపారావు ఆధ్వర్యంలో ఆచరింపజేసి గోదావరి ప్రాంతంలోని ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో మెట్ల పూజ చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో కేవలం అయ్యప్ప దీక్షాపర సాములే కాకుండా పట్టణంలో గల స్త్రీ పురుష భేదం లేకుండా వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నదానంలో పాల్గొని పునీతులయ్యారు గత దశాబ్దంగా సాంప్రదాయ సిద్ధంగా మాజీ జెడ్పిటిసి సమన్వయకర్త రాథోడ్ లత రామ్ నాయక్ దంపతులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని గురుస్వామి పిసు పార్టీ పాపారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గురుస్వామి అడిదల రాజన్న గురు స్వాములు కారంగుల కిషన్ పిసర రామచందర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ పడాల లక్ష్మీనారాయణ కౌట సురేందర్ రాజు రా సత్యం ఆలయ అర్చకులు నర్రానితీష్, విజయ్ పాల్గొన్నారు

# బ్యాంకుల్లో నిల్వ ఉన్న డబ్బులు అసలైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 20 ,( ప్రజాజ్యోతి ):** సంవత్సరాలకొద్దీ బ్యాంకుల్లో నిల్వ ఉన్న డబ్బులు అసలైన అర్హులకు చేరేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, చాలా ఏండ్లుగా బ్యాంకుల్లో ఉపసంహరించబడని నగదు అసలైన లబ్ధిదారులకు అందించేందుకు 'మీ డబ్బు- మీ హక్కు' అన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకుల్లో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు ఎన్నో ఏండ్లుగా ఉపసంహరించుకోకుండా ఉన్నాయని, వాటిని నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ నగదు ఉపసంహరణ అంశంపై ప్రజల్లో అవగాహన కలిగేలా బ్యాంకు అధికారులు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఖాతాల్లో ఎంత నగదు ఉపసంహరించకుండా ఉందో గుర్తించి, ఆ ఖాతాలకు ఎవరైతే అర్హులు ఉంటారో వారికి ఆ ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఈఎఫ్ ఖాతాల నగదు మొత్తం లబ్ధిదారులు ఉపసంహరించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పలువురి అర్హులకు ఈ కార్యక్రమంలో భాగంగా నగదు ఉపసంహరణకు సంబంధించి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బిఐ ఎల్డిఓ-ఏజీఎం రాములు, టీజీబీ ప్రాంతీయ మేనేజరు నవీన్, ఎస్ఎల్ బిసి ఏజీఎం. డిసి చారి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారోత్సవనికి గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో రావాలి మీ కూనేరు భూమన్న సర్పంచ్

**సారంగాపూర్, డిసెంబర్ 20,ప్రజా జ్యోతి :** సోమవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించగలరని సారంగాపూర్ గ్రామ సర్పంచ్ యువ నాయకులు కూనేరు భూమాన్న అన్నారు. మీ అన్నగా ఒక తమ్ముడిగా యువ నాయకుడిగా నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించినందుకు ధన్యవాదలు తెలిపారు.

## ప్రమాణ స్వీకారోత్సవనికి వచ్చి ఆశీర్వదించగలరు మీ కరిపె రవళి విలాస్ సర్పంచ్ జామ్




**సారంగాపూర్, డిసెంబర్ 20,ప్రజా జ్యోతి :** సోమవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించగలరని జామ్ గ్రామ సర్పంచ్ కరిపె రవళి విలాస్ అన్నారు. గ్రామ సర్పంచ్ గా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మీ సేవకుడి ప్రమాణ స్వీకారోత్సవనికి వచ్చి ఆశీర్వదించగలరు దండు సాయన్న సర్పంచ్ అడెల్లి



**సారంగాపూర్, డిసెంబర్ 20,ప్రజా జ్యోతి :** సోమవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అడెల్లి, అడెల్లి తండా గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించగలరని అడెల్లి గ్రామ సర్పంచ్ దండు సాయన్న అన్నారు. అడెల్లి విడిసి భవనంలో ఉదయం 9 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలిపారు.గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## బెస్ట్ వాసవి క్లబ్ వైస్ గవర్నర్ అవార్డు పొందిన మహాజన్ జితేందర్

**ఆర్యవైశ్య, వాసవి, వనిత క్లబ్బుల హర్షం**

**ఖానాపూర్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో బెస్ట్ వైస్ గవర్నర్ అవార్డును నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు, వైస్ గవర్నర్ మహాజన్ జితేందర్ కు అరుదైన అవకాశం దక్కింది ఈ మేరకు శనివారం హైదరాబాదులోని వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుగుల్లా రామకృష్ణ చేతుల మీదుగా తీసుకున్నారు శనివారం జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైశ్య కాన్ఫరెన్స్ హాల్లో పలు ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్య వాసవి వనిత కబ్ల ప్రతినిధులు బాధ్యులతో పాటు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పలువురు రాష్ట్ర వనిత క్లబ్ నాయకురాళ్లు పాల్గొన్న సమావేశంలో హర్షద్వానాల మధ్య మహాజన్ జితేందర్ కు అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిర్మల్ జిల్లాకు చెందిన ఆర్య వైశ్యులకు చెందిన ఇతరత్రా సంఘాల క్లబ్బుల నాయకులు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు గతంలో అనేక సంవత్సరాలుగా ఖానాపూర్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజాంబాద్ జిల్లాల్లో పేరు ప్రఖ్యాతులు పొంది వైస్ గవర్నర్గా పదవి బాధ్యతలు స్వీకరించి నేడు ఉత్తమ బెస్ట్ వైస్ గవర్నర్గా ఎన్నిక కావడం తో మహాజన్ జితేందర్ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పలువురు మిత్ర బృందాలు ఆనందం వ్యక్తం చేశారు



## ఘనంగా జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన

**ప్రధాన ఆకర్షణగా విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20,( ప్రజా జ్యోతి):** పట్టణంలోని కాన్వెంట్ పాఠశా లలో రెండు రోజుల పాటు కొన సాగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్%-% విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శని వారం సాయంత్రం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృ క్పథాన్ని పెంపొందించ డమే కా కుండా, సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూ చించే విధంగా ఉపాధ్యాయు లు వారిని ప్రేరేపించాల్సిన అవ సరాన్ని గుర్తు చేశారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థు లలో సృజనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తా యని, వారు సమాజ సమస్య లను పరిష్కరించేందుకు పరి శోధనలను కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా వారిని ప్రో త్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. వినూత్న ఆవి ష్కరణల విభాగంలో తెలంగా ణలో ఐదవ స్థానం సాధించ డం ప్రత్యేక గర్వకారణమని చెప్పారు. అలాగే, రాష్ట్ర స్థా యి పోటీలు కామారెడ్డి లో జర గనున్నందున, విద్యార్థులను జాతీయ స్థాయికి ఆవిష్కరణ లు ఎంపిక అయ్యేలా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రదర్శనలో మొత్తం దాదాపు 600 ఆవిష్కరణలు ప్రదర్శిం చారు. ఇందులో వైజ్ఞానిక వి భాగం %-% 555, ఇన్స్పైర్ విభా గం %-% 46 ఎగ్జిబిట్లు ఏర్పాటు చేశారు. సైన్స్ ఫెయిర్ విభాగం %-% 50, ఇన్స్పైర్ విభాగం %-% 5 ప్రత్యేక ప్రదర్శనలను ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలి పారు. విద్యార్థులు సృష్టించిన సోలార్ ఎనర్జీ, విండ్పవర్, ప ర్యావరణ పరిరక్షణ, పునరు త్పాదక శక్తి వనరులు, ఆరో గ్యం, రోడ్డు భద్రత, రవాణ, ఆ ధునిక సాంకేతిక విజ్ఞానం వం టి ప్రదర్శనలు ముఖ్య ఆకర్ష ణగా నిలిచాయి. ఈ కార్యక్ర మంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీఈఓ రాజే శ్వర్, ట్రస్మా అధ్యక్షుడు రంగి నేని పవన్ రావు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రి న్సిపాల్ మారియ రోజ్, సెక్టోరి యల్ అధికారులు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఆరోగ్యపట్ల ప్రత్యే క శ్రద్ధ వహించాలని, బాలికల ఉన్నతవిద్యకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఆదిలాబాదు గ్రామీ ణ మండలం మామిడిగూడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠ శాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఫౌండే షన్ వారి సహకారంతో విద్యా ర్థులకు స్వెటర్లు, షూస్ పంపి ణీ కార్యక్రమంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ బా లికల ఉన్నతవిద్యకు తల్లిదం డ్రులు ప్రోత్సాహాన్ని అందించా లని అన్నారు. జిల్లాలో చలి తీ వ్రత ఎక్కువగా ఉన్నందున వి ద్యార్థులు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్యం తో ఉంటె చదువుపై ఆసక్తి త గ్గుతుందని అన్నారు. విద్యార్థు ల సంరక్షణ కోసం స్వెటర్లు, షూస్ అందించడం జరుగు తుందని తెలిపారు. ఇక్కడ చదివే విద్యార్థులు జిల్లా స్థా యిలో టాపర్లుగా నిలుస్తున్నా రని, ఎక్కువ కష్టపడి రాష్ట్రస్థా యిలో టాపర్ గా నిలవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి గత పరీక్షల మోడల్ ప్రశ్న ప త్రాలను ప్రాక్టీస్ చేయాలని, ప్ర త్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారికి సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యా యులకు ఆదేశించారు. 10/ 10 జిపిఏ సాధించడం వల్ల నీ ట్, ఐఐటి, జేఈఈ వంటి కో ర్సులు ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని, ప్రభుత్వ విద్య సంస్థల్లో సీటు లభిస్తే పోషకు లపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై, అవగాహన కల్పించి వారి భవి ష్యత్తుకు మార్గం చూపాలని తెలిపారు. ఇటీవల భీంపూర్ మండల విద్యార్థిని క్యాట్ పరీ క్షలో రాణించి ఢిల్లీ యూనివర్సి టీలో సీటు పొంది న్యాయ వి ద్యా (లా) చదివే అవకాశం పొందిందని గుర్తు చేశారు. తల్లి దండ్రులు ఆడపిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్న తంగా రాణించేందుకు తోడ్పా టునందించాలని కలెక్టర్ కోరా రు. ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ మామి డి గూడా ఆశ్రమ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు ఇబ్బం దులు కలుగకుండా కిచెన్ షెడ్ లో మరమ్మతులు, వేడి నీటి కో సం గ్రీసర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థు లు ద్రుష్టి మరల్చకుండా మంచి గా చదవాలనే ఉద్దేశంతో అన్ని వసతులు చేస్తున్నాం అన్నా రు. విద్యార్థులు తినే ముందు చేతులు కడుక్కొని భోజనం చే యాలనీ, 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేయకుం డా వారి ఉన్నత విద్య చదివేం దుకు గ్రామస్తులు తల్లిదండ్రుల కు అవగాహన కల్పించాలన్నా రు. ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే జనవరి నుండి 5వ తరగతి వి ద్యార్థులకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించే ఏర్పాటు చేయడం జరుగుతుందని వి వరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా,డిడి అంబాజీ, ఏటిడిఓ నిహారిక, వి ద్యార్థులు, తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# డిసిసిబి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** సహకార సంఘాలకు ప్రాతి నిధ్యం వహిస్తున్న చైర్మన్‌ల పదవి కాలం పూర్తి కావడంతో ఇక వాటిని ప్రభుత్వం రద్దు చే సింది. ఇక పాలకవర్గాల రద్దు కావడంతో ఇక ప్రత్యేక అధికా రులను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు లు జారీ చేసింది ఈ మేరకు ఆ దిలాబాద్ డిసిసిబి ప్రత్యేక అధికారిగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా బా ధ్యతలు స్వీకరించారు. శనివారం కలెక్ట రేట్ లోని తనచాంబర్‌లో డిసిసిబి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సహకార శాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు శుభాకాంక్షలు తె లిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డిజిఎంలు వెం కట స్వామి, భీమేందర్, అసి స్టెంట్ రిజిస్టర్ ఆత్మారామ్, పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** వాహనదారులందరూ రహదా రి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సా ధ్యమవుతుందని, కాబట్టి వా హ నదారులకు రహదారి భద్ర త పై విస్తృత అవగాహన క ల్పించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి రామకృష్ణా రావు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వ హించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శని వారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామ కృ ష్ణారావు, రవాణా శాఖ ప్ర త్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలి సి అన్ని జిల్లాల కలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫ రెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ గతంలో తె లంగాణ లో రోడ్డు భద్రతా వా రోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త ర్వాత రహదారి భద్రతా మాసో త్సవాలను నిర్వహిస్తు ప్రజల కు రోడ్డు భద్రతపై విస్తృత అవ గాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులందరూ రహదా రి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సా ధ్యమవుతుందని అన్నారు. కా బట్టి వాహనదారులకు జాతీ య రోడ్డు భద్రతా మాసోత్సవా ల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పిం చాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సం బంధిత శాఖలు సమన్వయ ము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అ వగాహన కార్యక్రమాలు నిర్వ హించి ప్రమాదాలను నివారిం చేలా చర్యలు తీసుకోవాలన్నా రు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాల న్నారు. పాఠశాలల్లో, కాలేజీ లలో విద్యార్థులకు ట్రాఫిక్ ని బంధనలు, హెల్మెట్ ధరించ దం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అం శాలపై అవగాహన కల్పించాల న్నారు. రాష్ట్రంలో సగటున రో జుకు రోడ్డు ప్రమాదాల కారణం గా 20 మంది మరణిస్తున్నార న్నారు. అవగాహన ద్వారా ఒ క్క రోడ్డు ప్రమాదాన్ని నివారిం చినా ఆ కుటుంబానికి వెలుగు లు నింపినట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను ని ర్వహించి ప్రజలను, విద్యార్థు లను, యువతను, వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిని భాగస్వా మ్యం చేసి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా అ ధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మాట్లాడుతూ, వాహనదా రులందరూ రహదారి భద్రత ని యమాలు పాటిస్తే రోడ్డు ప్రమా దాల నివారణ సాధ్యమవు తుందని, కాబట్టి వాహనదారు లకు రహదారి భద్రత పై విస్తృ త అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. జిల్లాలో ప్రతి ఒక్కరి కి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించ ను న్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవం తం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎ స్పీ అఖిల్ మహాజన్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ ఆర్ఎం భవా ని ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గం ను ఘణంగా సన్మానించిన గ్రామస్తులు

**కడెం,డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** మండలం లోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి లోని పెత్తర్పు ప్రాథమిక పాఠశా లలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులను ఘణంగా సన్మా నించారు. సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న, ఉప సర్పంచ్ జాడి లక్ష్మి ఆనంద్, వర్డు మెంబర్ దొంగారి లక్ష్మి శంకర్ లకు,హెచ్ ఎం గంగారాం శాలువాలు కప్పి ఘణంగా సత్కరించారు. గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఉ పాధ్యాయులు స్వామి, ఐ ఎఫ్ టియుజిల్లా ఉపాధ్యక్షుడు దు ర్గంలింగన్న, వివొ అధ్యక్షురాలు సు మతి, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సర్కారు బడిలో వంటల పండుగ

**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌఠ బి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ వంటల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆహారపు అలవాట్లపై పిల్లలకు అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సాంప్రదాయ ఆహారం ఎంతో మేలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే వివిధ ఆహార పదార్థాల వల్ల ఎటువంటి విటమిన్లు శరీరానికి మేలు చేస్తాయో స్వయంగా పిల్లలకు తెలియజేసినట్లుగా తెలిపారు. అనంతరం విద్యార్థులు ఇంటి వద్ద వివిధ రకాల వండుకొచ్చిన వంటకాలు రుచులతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రథమ బహుమతులు



**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో బోథ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతులను పొందినట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె వివరాలను తెలుపుతూ ముఖ్యంగా పలు రకాల పోటీలైన నేచురల్ వాటర్ ప్యూరీ ఫైర్, మల్టీపర్పస్ అగ్రికల్చర్ క్విజ్ ఇలా ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అన్నింటిలో ప్రథమ బహుమతులను తమ పాఠశాల విద్యార్థులు సాధించినట్లుగా తెలిపారు. అలాగే విద్యార్థులు బహుమతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నట్లుగా పేర్కొన్నారు. విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించడం పట్ల వైస్ ప్రిన్సిపల్ సందుక్వర్ ప్రవీణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# సన్మానం

**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సోనాల ఎనిమిదవ వార్డ్ మెంబర్ గా ఎన్నికైన రుచిత రమేష్ ని కలిసి భీమ్ ఆర్మీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా శనివారం భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు సాధించాలని ఎనిమిదవ వార్డుతో పాటు గ్రామాన్ని అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేయాలని, తమ మద్దతు రుచిత రమేష్ కి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు కిరణ్, అరవింద్, సాయి చరణ్, రాహుల్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాంపూర్ సిఎచ్ పి ని సందర్శించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు

మంచిర్యాల, 20, డిసెంబర్( ప్రజా జ్యోతి ): సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని సి ఎచ్ పి ని సందర్శించారు. పలు డిపార్ట్మెంట్లోని కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య , బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా లు మాట్లాడుతూ, శ్రీరాంపూర్ సి ఎచ్ పి లోని యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారని, సేఫ్టీని గాలికి వదిలేసి ఇంజనీర్లు కార్మికుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. నిన్న శుక్రవారం తృటిలో ప్రమాదం తప్పిందని, ప్రధానంగా వే బ్రిడ్జికి సంబంధించి గడ్డర్లు వంకర పోయి, వే బ్రిడ్జ్ క్యాబిన్ మీదకు లోడ్ తో ఉన్న లారీ ఒరగడం జరిగిందని, ప్రతిరోజు భారీ లోడ్లతో లారీలు వచ్చి వేబిడ్జ్ మీద తూకం వేసుకుంటారని అలాంటి వే బ్రిడ్జిని పర్యవేక్షించడంలో ఇంజనీర్ల నిర్లక్ష్య ధోరణి వల్లనే వే బ్రిడ్జి గడ్డర్లకు ఉన్న బోల్టులను సరిగ్గా టైటు చేయకపోవడం వల్ల గడ్డరులు వంగిపోయి ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈనెల 5 న కూడా కార్మికుడు బెల్టు పై నిలబడి పనిచేస్తున్నప్పుడు బెల్టు దానికదే నడవడం వల్ల దాని మీద పనిచేస్తున్న కార్మికుడు సుమారు 20 మీటర్ల వరకు బెల్ట్ మీదనే వెళ్లడం జరిగిందని అదృష్ట వశాత్తు అక్కడున్న కార్మికులు అప్రమత్తమై వెంటనే బెల్టును నిలిపివేయడం వల్ల ప్రమాదం తప్పిందని లేకపోతే ఇంకో 15 మీటర్ల దూరంలో ఉన్న సైజర్ అనే యంత్రంలో కార్మికుడు పడిపోయేవాడన్నారు. ఈ ప్రమాదం జరగడానికి ముఖ్య కారణం ఆర్మిక్స్ అనే కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రికల్ పరికరం పనిచేయకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, కానీ అసలు నిజాన్ని ఒప్పుకోకుండా వారి తప్పుని కప్పిపుచ్చుకోవడానికి ఇక్కడి ఉన్నత అధికారులు నలుగురు కార్మికులను సస్పెండ్ చేయడం విడ్డూరమ్మన్నారు. ఈరోజుకు కూడా ఆర్మిక్స్ కి సంబంధించిన పరికరంలో ఉన్న పొరపాటును సరిదిద్దకుండా అదేవిధంగా కొనసాగిస్తున్నారని దీనిని ఇలాగే కొనసాగించడం వలన



భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా వేగన్లు లోడ్ చేసే ట్రాక్టెన్ దగ్గర బురదగా ఉండటం వల్ల వ్యాగన్లను నింపేటప్పుడు కార్మికులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇంజనీర్ల దృష్టికి పలుసార్లు తీసుకు వెళ్లిన నేటి వరకు సమస్యను పరిష్కారం చేయలేదన్నారు. సి ఎస్ పి లో పనిచేసేటప్పుడు కార్మికులకు వస్తున్న ఇబ్బందులను ఇంజనీర్ల దృష్టికి తీసుకువెళ్తే వాటిని పరిష్కారం చేయకుండా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన కార్మికులను టార్గెట్ చేసి నానా ఇబ్బందులకు గురిచేసి వాళ్ల షిఫ్ట్ లలో కోతలు విధించడం, చిన్నచిన్న తప్పులు జరిగితే చార్జి సీట్లు, సస్పెండ్లు ఇవ్వడం, యూనియన్ నాయకులు సేఫ్టీ మీటింగ్లో చెప్పిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకోకపోవడం చేస్తూ ఇక్కడి అధికారులు ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా చంద్ర లింగం అనే ఇన్చార్జ్ అధికారి, సదయ్య అనే ఇంజనీరు ఇద్దరు కలిసి కార్మికులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలుసార్లు గుర్తింపు కార్మిక సంఘంగా వారి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి మార్పు లేదని, ఈ విధానాలను ఇప్పటికైనా మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో గుర్తింపు కార్మిక సంఘం గా ప్రతిఘటిస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి తిరుపతి, సాయి రాజు, గునిగంటి నరసింహారావు, అశోక్ రెడ్డి, మావో, ఈశ్వర్, ఓదెలు, లచ్చయ్య, కల్లేపల్లి శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, అశోక్, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసిన ఆదిలాబాద్ ఎంపీ నగేష్

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ ఢిల్లీలో శని వా రం రైల్వే బోర్డు చైర్మన్ సం జ య్ కుమార్ ని, కలిసి ఆర్మూర్ -ఆదిలాబాద్ , రైల్వేలైన్ డిపి ఆర్ ని త్వరలో ఆమోదం తెల పాలని, ఎల్ సి 71 ఆర్ ఓబి టెండర్లు పిలవాలని విన్న విం చారు.



## సోన్ పల్లి సర్పంచ్ ను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి





ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి): సిరికొండ మండలం సోన్ పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎ న్నికైన గాయ్ కాంబ్లె లక్ష్మీ కాం త్ వార్డు మెంబర్లు బుస్సెవాడ్ సంతోష్, అమోల్, సోన్ కంబ్లె సందీప్, జగ తాప్ మౌనిక ఈ శ్వర్ లు శని వారం తెలంగా ణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రె డ్డి ని మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన వారిని శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి అ భినందనలు తెలియజేశారు.

## గుడిహత్నూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎంపీ, సోయం బాపూ రావు

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గంలోని గుడి హత్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఆదేశీలని, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమి తి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు తన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మా నించి శు భాకాంక్షలు తెలిపారు





## మంచిర్యాల "నెక్స్ ఐ రా" ఐటీ కంపెనీ పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మంచిర్యాల, 20, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన మోతె శరత్ చంద్ర మంచిర్యాలలో శ్రీ.శ్రీనగర్లోని వి.మార్ట్ పైన త్వరలో ప్రారంభించనున్న ఐ.టి కంపెనీ, సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సెంటర్ స్టార్ట్ అప్ కి సంబంధించిన గోడ ప్రతులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తన చాంబర్లో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మోతె శరత్ చంద్ర సైకాలజిస్ట్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ తో కలిసి ఆవిష్కరించారు. మంచిర్యాలలో ఈ తరహా ఐ.టీ టూల్స్ తో తొలిసారిగా ప్రారంభించనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్సెస్, ఎంబెడెడ్ సిస్టమ్స్, దేవాప్స్, రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సాఫ్ట్వేర్ స్కిల్ డెవలప్మెంట్, తదితర సదుపాయాలతో త్వరలో ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్కు కంపెనీ వివరాలు తెలిపారు. పచ్చని మొక్కతో ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు.





## ఎస్ఓ మేడం ఉంటే మేము ఉండము"..

### విద్యార్థినులు తహసీల్దార్ ఎదుట నిరసన ఆందోళన

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి: వాంకిడి మండల కేంద్రంలో ఉన్న కేజీబివి (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం)లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. విద్యాలయంలో పనిచేస్తున్న ఎస్ఓ మేడం తమను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు తరగతులను బహిష్కరించారు. ఎస్ఓ మేడం అవమానకరమైన మాటలతో ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను అనుచిత పదజాలంతో దూషిస్తూ, మానసిక హింసకు గురి చేస్తున్నారని వాపోయారు.ఈ నేపథ్యంలో విద్యార్థినులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. "ఎస్ఓ మేడం ఉంటే మేము విద్యాలయంలో ఉండలేము" అంటూ అధికారులకు తమ గోడు వినిపించారు. విద్యార్థినుల నిరసనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థినులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# రైతులు యాప్ లోనే యూరియా బుక్ చేసుకోవాలి.

**జన్నారం,డిసెంబర్20(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన రైతులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ స్మార్ట్ యాప్ లోనే ఇకపై యూరియాను బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారికంగా విడుదల చేసిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి గాని లేదా కింద ఇవ్వబడిన లింకు నుండి గాని డౌన్లోడ్ చేసుకొని రైతు భరోసా కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి, ఓటిపి వెరిఫికేషన్ ద్వారా పట్టా పాస్ బుక్ నెంబర్, సాగు చేస్తున్న పంట, సాగు విస్తీర్ణం ఎంటర్ చేస్తే రైతులకు అవసరానుసారంగా యూరియా బ్యాగుల సంఖ్య యాప్ లో చూపిస్తుందని అన్నారు. తదుపరి మండలంలోని డీలర్ షాప్ ని ఎంపిక చేసి బుకింగ్ చేసుకోని తప్పనిసరిగా 24 గంటల లోపు వెళ్లి తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం యూరియా మాత్రమే యాప్ లో అందుబాటులో ఉందని, డి ఏ పి,కాంప్లెక్స్ ఎరువులు ఇప్పటికీ పాత విధానంలోనే లభిస్తాయని తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.



## తెలంగాణ రాష్ట స్థాయి యు-14 బాయ్స్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మంచిర్యాల జిల్లా క్రీడాకారులు

**మంచిర్యాల, 20, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని జె ఎన్ ఎస్ స్టేడియం బాక్సింగ్ హాల్లో ఈనెల 18 నుంచి 20 వరకు జరిగిన 69వ ఎస్. జి. ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి యు -14 బాయ్స్ బాక్సింగ్ పోటీలలో మంచిర్యాల జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ కేంద్రం క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. ఎస్.షణ్ముఖ తేజ (32 నుంచి 34) కేజీల బరువులో పసిడి పథకం,ఎన్.సాయి ధీరజ్ (42 నుంచి 44) కేజీల బరువులో కాంస్య పథకం సాధించినట్లు ఖేలో ఇండియా బాక్సింగ్ కేంద్రం శిక్షకుడు చిలువేరు రాజేష్ శనివారం తెలిపారు. పసిడి పథకం సాధించిన ఎస్.షణ్ముఖ తేజ ఈనెల 26 నుంచి 31 వరకు గుణ, మధ్యప్రదేశ్ లో జరిగే 69వ ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన ను న్నట్లు శిక్షకుడు చిలువేరు రాజేష్ తెలిపారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను డిఈ ఒ ,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ, డిప్యూటీ ఎస్ ఒ లు అభినందనలు తెలిపారు.



# ఫుట్ బాల్ ఆటగాడు మెస్సీ పై ఉన్న శ్రద్ధ సింగరేణి ఆవిర్భావ వేడుకుల పై లేకపోవడం బాధాకరం

**అధికారుల తీరు పట్ల సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం ఆగ్రహం**

**మంచిర్యాల, 20, డిసెంబర్,( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రానికే తల మానికమైన సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ నెల 23 న ఘనంగా, అట్టహాసంగా కార్మికుల మనోభావాలకు అనుగుణంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలను నిర్వహించాల్సిన సింగరేణి యాజమాన్యం ఆవిర్భావ వేడుకులకు ఈసారి సరి పోయే విధంగా నిధులను కేటాయించకపోవడం , వేడుకలను జిమ్ ల కార్యాల ఆవరణలో నిర్వహించడాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నదని నాయకులు అన్నారు. మంచిర్యాల పట్టణ కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ, ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ పై ఉన్న శ్రద్ధ ఆవిర్భావ వేడుకల పై లేకపోవడం అధికారుల అనాలోచిత నిర్ణయం, చాన బాధాకరం అని అన్నారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఫుట్ బాల్ ఆటకోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన సింగరేణి అధికారులు సింగరేణి ఆవిర్భావ వేడుకలకు నిధులను కోత పెట్టి వేడుకలను తు,తు,మంత్రం గా నిర్వహించడం శోచనీయమన్నారు . 130 సంవత్సరాల సింగరేణి చరిత్రలో మాయని మచ్చ గా మిగిలిపోతుందని మంచిర్యాల జిల్లా కేంద్రం లో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం అధికారుల తీరు పట్ల తీవ్ర ఆవేదన వెలుబుచ్చారు. ప్రతి సంవత్సరం సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి, ఉత్పాతకలను అధికమించి సింగరేణి సంస్థ కు వేల కోట్ల లాభాలను తీసుకొస్తున్న సింగరేణి డే ను అత్యతి వైభవంగానిర్వహించా ల్సిన



అధికారులు వేడుకల నిధులకు కోత పెట్టి ఆవిర్భావ వేడుకల పట్ల కార్మికుల మనోభావాలను దెబ్బ తీయడమే మన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ నెల 23 న సింగరేణి వ్యాప్తంగా స్టేడియం లలో భూ గర్భ గనులు, ఓసీపీల నమోనా, బ్లాస్టింగ్ గ్యాలరీ , రెస్క్యూ, పర్యవరం తదితర ప్రత్యేక స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని, మైదానాలను సుందరంగా తీర్చిదిద్దాలని సాంస్కృతిక కార్యక్ర మాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని సింగరేణి యాజమాన్యన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం డిమాండ్ చేస్తున్నదన్నారు.ఈ సమావేశం లో గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, ఏ గంగయ్య, నాయకులు అడిచర్ల రాజేశం,చారి, పర్వతాల యాదవ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలి, జై సింగరేణి జై జై సింగరేణి, జై తెలంగాణ అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**లి దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల, 20, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు వెంటనే చెల్లించాలని, మెనూ చార్జీలు పెంచాలని, కోడిగుడ్లను గ్యాస్ ను ఉచితంగా సరఫరా చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సిఐటియు) మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రోజు రోజుకు నిత్యాసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు పెరుగుతుంటే మెనూ చార్జీలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు




చెల్లించే బిల్లులలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,జనరల్ అంటూ బిల్లులు వేస్తున్నారని, అలాకాకుండా ఒకే విధంగా బిల్లులు చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలు, కోడి గుడ్ల, మెనూ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. అదే విదంగా కోడిగుడ్లను, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, ఐడి కార్డులు, యూనిఫామ్ లు ఇవ్వాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.రఫీయా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, రబియా,సరిత, మధునమ్మ, గడ్డం లక్ష్మి, వరలక్ష్మి, ఉమా జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపాలిటీ 17 వార్డులో వివిధ అభివృద్ధి పనులు

**మంచిర్యాల, 20, డిసెంబర్( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులో 39 డివిజన్ లో గల వినాయక నగర్, నాగదేవత కాలనీ లో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. 5 లక్షల నిధులతో డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని మంచిర్యాల మున్సిపాలిటీ 17వ వార్డు ఎక్స్ కౌన్సిలర్స్ 39 డివిజన్ ఇంచార్జ్ సోదరి సునీత ప్రభాకర్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్, నాగదేవత కాలనీ వాసులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపిస్తున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు 17వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్స్ పూదరి సునీత ప్రభాకర్ లు కృతజ్ఞతలు తెలిపారు.



# అతి చిన్న వయసులోనే సర్పంచ్ పీఠం

**సర్పంచ్‌గా కామెర మనోహర్ రికార్డు విజయం**



**జైపూర్: డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,గ్రామ రాజకీయాల్లో యువత పాత్ర ఎంత కీలకమో చాటుతూ,అతి చిన్న వయసులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కామెర మనోహర్ ఘన విజయం సాధించారు, ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు స్పష్టంగా యువ నాయకత్వం వైపే ఉందని ఫలితాలు నిరూపించాయి,మిట్టపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలవగా,మొత్తం 1592 ఓట్లు పోలయ్యాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు అనే తేడా లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవడంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం ఉత్సాహంగా కనిపించింది, ఓట్ల లెక్కింపు సమయంలో ఉత్కంఠ నెలకొనగా ప్రతి రౌండ్‌లోనూ కామెర మనోహర్ ముందంజలో కొనసాగారు, చివరకు 217 ఓట్ల అత్యధిక మెజారిటీతో ఆయన గెలుపొందడం గ్రామ రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. అతి చిన్న వయసులోనే సర్పంచ్‌గా ఎన్నిక కావడం మిట్టపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది ప్రచారంలో గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు, పారదర్శక పాలన వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించిన కామెర మనోహర్ మాటలకు ప్రజలు మద్దతు పలికారు.ప్రత్యేకంగా యువత ఆయనకు భారీగా ఓటు వేయడం ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది గెలుపు అనంతరం మాట్లాడిన కామెర మనోహర్,ఇది నా వ్యక్తిగత విజయం కాదు. మిట్టపల్లి గ్రామ ప్రజల విజయం. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కృషి చేస్తాను. ప్రతి వర్గాన్ని కలుపుకొని ముందుకు సాగుతాను అని అన్నారు.ఫలితాల వెల్లడి తర్వాత గ్రామంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. అభిమానులు, మద్దతుదారులు బాణాసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. అతి చిన్న వయసులో సర్పంచ్‌గా గెలిచిన కామెర మనోహర్ విజయం యువ నాయకత్వానికి ప్రేరణగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.మొత్తంగా మిట్టపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు యువత శక్తిని చాటుతూ,గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లుగా నిలిచాయి.

# రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :** రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, శాంతి భద్రతల డి. జి. పి. మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్. పి.లు, అదనపు కలెక్టర్లు, రవాణా, ఇంజనీరింగ్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య, విద్య శాఖల అధికారులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులతో రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రహదారి భద్రతా మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, 2026వ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి జిల్లాలో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రమాదం వలన మనిషి మరణం క్షతగాత్రులు అయితే కుటుంబం ఆర్థికంగా చిత్రమవుతుందని, ఇలాంటి అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రహదారి, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా తెలియజేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన వెంటనే శతకాత్రులను సమీప ఆసుపత్రికి తరలించే విధంగా ప్రజలలో సామాజిక బాధ్యత పై చైతన్యం తీసుకురావాలని తెలిపారు.

**కొమురం భీం ఆసిఫాబాద్**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన



సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, (ఎస్. పి). నితిక పంత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, రవాణా, రహదారులు భవనాలు, మున్సిపల్ శాఖల అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలను నెల రోజుల పాటు నిర్వహించేందుకు కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటామని, రహదారి నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాలను ప్రతి నెల నిర్వహించి అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నామని, పాఠశాలలు, కళాశాలలలో రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆటో ట్రాక్టర్ లారీ డ్రైవర్లకు సమావేశాలు నిర్వహించి తగు సూచనలు ఇస్తున్నామని ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతీయ రహదారి ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రహదారి భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మూడు గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్ ఎన్నికలు

**జైపూర్: డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని టేకుమట్ల,వేలాల,మిట్టపల్లి గ్రామపంచాయతీల్లో వాయిదా పడిన ఉపసర్పంచ్ ఎన్నికలు శనివారం రోజున నిర్వహించారు. అధికారులు పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి.ఎన్నికల ఫలితాల్లో టేకుమట్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా గోనే ప్రవీణ్, వేలాల సుందిల్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా రాజలింగు, మిట్టపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా కుమ్మరి రాకేష్ ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు రాజన్న, శ్యామ్ సుందర్,యు. రాజేందర్ కీలకంగా వ్యవహరించగా,మండల ఎంపీడీఓ జి. సత్యనారాయణ,ఎంపీఓ శ్రీపతి బాపురావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతా చర్యలను స్థానిక ఎస్సై శ్రీధర్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమం లో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆర్. శ్రావణి, రాకేష్ ప్రవీణ్, సర్పంచులు బల్ల వెంకటేష్, మనోహర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## జిల్లాలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, మాతా శిశు సంరక్షణ ,జాతీయ ఆరోగ్య మిషన్ ల వైద్య బృందం పర్యటన



**మంచిర్యాల, 20,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశానుసారము జిల్లాలో శనివారం అకస్మికంగా తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ మాతా శిశు సంరక్షణ డాక్టర్ సుధీర, జాతీయ ఆరోగ్య మిషన్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డాక్టర్ శిల్పారెడ్డి, డాక్టర్ విక్రమ్, డాక్టర్ మనోజ్ ల తో కూడిన వైద్య బృందము జిల్లాలో మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు . ఈ పర్యవేక్షణ కోసం ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాసిపేట, వ్యాపాల ఉపకేంద్రము, మాతా శిశు సంరక్షణ కేంద్రంలాల్లో పాల్గొన్నారు. ఈ జిల్లాలో మాతా శిశు కార్యక్రమాలు, గర్భవతుల నమోదు, గర్భవతులకు అందిస్తున్న వైద్య సేవలను, శిశు సంరక్షణ, సూపర్ స్పెషాలిటీ వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నమోదైన గర్భవతుల వివరాలను , సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ల పైన ఆడిట్ చేయడం జరిగింది. సి సెక్షన్ ఆడిట్ పేపర్లను నర్సింగ్ అధికారుల ద్వారా వెరిఫికేషన్ చేయడం, రిఫర్ చేసిన కేసుల వివరాలను ఎందుకు రిఫరల్ చేశారో జస్టిఫికేషన్ గురించి తెలుసుకొని తగు ఆదేశాలను , సూచనలను జారీ చేశారు . అదేవిధంగా ఎక్కడి నుంచి వచ్చిన ఆసుపత్రిలో కేసులు నమోదు చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావియరాదని, మాతృ మరణాలను, శిశు మరణాలను తగ్గించే కార్యక్రమంలో భాగంగా అన్ని స్పెషాలిటీ వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు .ముఖ్యంగా హెల్ప్ డెస్క్ వారు ఈ నెలలో ఉన్న గర్భవతుల వివరాలను వారికి ఫోను ద్వారా తెలుసుకొని తగు సూచనలు, ఆరోగ్య సేవలు, సర్వీసులు అందించాలని లేకుంటే చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా బెల్లంపల్లి ఆసుపత్రిలో, కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వ్యాపార ఉప కేంద్రంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను గర్భవతుల వివరాలను తెలుసుకున్నారు . వైద్య సేవ ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత , డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అరుణ శ్రీ, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ రవి, డాక్టర్ దివ్య, వైద్య సిబ్బంది, వైద్యులు, నర్సింగ్ అధికారులు , బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, సత్తయ్య నామ్దేవ్ పాల్గొన్నారు. జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలను వాటి వివరాలను కమిషనర్ కు, ఈ జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# సింగరేణి రక్షణ పక్షోత్సవాలలో రక్షణ పరికరాల కొరతనా..? ఇదేమి విడ్డూరం..!!

**టిబిజికేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల, 20,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి రక్షణ పక్షోత్సవాలలో రక్షణ పరికరాల కొరత సరికాదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టిబిజికేఎస్ ) ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. అయన శనివారం మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో రక్షణ పక్షోత్సవాలను సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ లలో జరుపుతున్న యాజమాన్యం కార్మికులకు ప్రథమంగా కావాల్సిన పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ (పి.పి.ఇ )కిట్ అనగా కార్మికుల ధరించే హెల్మెట్స్, వార్మ కోట్లు, మూడు సంవత్సరాలకు ఒకసారి అలాగే ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే షూస్, సాక్సులను ఇవ్వవలసిన యాజమాన్యం షెడ్యూల్ దాటిన గాని ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు .అందులో నాణ్యత లేని హెల్మెట్లను, షూస్ లను ఇవ్వటం వల ఎక్కువ రోజులు నాణ్యత లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు . అదేవిధంగా నాణ్యతలేని రాడ్లను సరఫరా చేయటం వల్ల రక్షణ లోపించి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, అంతేకాకుండా సింగరేణి వ్యాప్తంగా హెల్మెట్లు నాలుగు ఫీట్ల స్టోన్ లార్డ్స్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయన్నారు .ఇలా చెప్పుకుంటూ పోతే కార్మికులకు కావాల్సిన కనీసమైన రక్షణకు సంబంధించిన పనిముట్లు సకాలంలో సరఫరా చేయకపోవడం యాజమాన్యం కు, ఈ రక్షణ ఆడిట్ బృందానికి కనబడటం లేదా అని అన్నారు . అంతేకాకుండా సింగరేణికి సంబంధం లేనటువంటి ఎన్నో కార్యక్రమాలకు కోట్లాది లను ఖర్చు పెడుతున్న యాజమాన్యం కార్మికుల రక్షణకు సంబంధించిన వాటికి ఎందుకు ఖర్చు పెట్టడం లేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సూటిగా ప్రశ్నిస్తుందన్నారు . ఈ విషయాలలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం అడుగులకు మడుగులోతుతూ చోద్యం చూస్తున్నారని , యాజమాన్యంతో పాటు రక్షణ సమావేశాలలో పాల్గొంటున్న గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాలు సమావేశాలలో చెప్పేది ఒకటి బయటకు వచ్చి చేసేదొకటి అన్న చందంగా మారిపోయాయని విమర్శించారు .సింగరేణికి సంబంధం లేని కార్యక్రమాలకు కోట్లలను ఖర్చు పెడుతూ కార్మికులకు సంబంధించిన రక్షణకు, రక్షణ పరికరాలకు అలాగే కార్మికులు ఆనందత్సవాలతో ఉత్సాహంగా ప్రతి ఏటా జరుపుకునే సింగరేణి డే కూడా సరిపడ విధులు మంజూరు చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు . ఈ విషయాల్లో అడగవలసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా వైపల్యం చెందటం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, కావున కార్మికులకు ఇవ్వవలసిన నాణ్యమైన రక్షణకు సంబంధించిన పరికరాలను , పనిముట్లను వెంటనే సరఫరా చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు ఎండిలాల, గడ్డం వెంకట్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శులు గడ్డం మహిపాల్ రెడ్డి, సాదుల భాస్కర్, వెంగళ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఎన్నికలు:

**అధ్యక్షుడిగా తమ్మిశెట్టి విజయ్ కుమార్ ఘనవిజయం.**



**మందమర్రి, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):** మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జరిగిన హోరాహోరీ పోరులో తమ్మిశెట్టి విజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో విజయం సాధించారు. ?శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సంఘంలో మొత్తం 511 మంది ఓటర్లు ఉండగా, 482 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ?పోలింగ్ ముగిసిన వెంటనే ఎన్నికల అధికారులు ఓట్లను లెక్కించారు. తమ్మిశెట్టి విజయ్ కుమార్ 300 మాయ రమేష్ 169, చెల్లని ఓట్లు 13,మొత్తం 482, ఓట్లలో విజయ్ కుమార్ 300 ఓట్లు సాధించి, 131 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ?ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారులుగా కె. మహేందర్ రెడ్డి, ఆర్. మోహన్, ఆర్. వెంకటేశ్వర్లు పారదర్శకంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ అధికారులు (ఎం.ఆర్.ఓ, మున్సిపల్ కమిషనర్, ఎస్.ఐ.) ఈ ఎన్నికల సరళిని సందర్శించి పర్యవేక్షించారు. ?విజయ్ కుమార్ గెలుపుతో ఆయన మద్దతుదారులు మార్కెట్ పరిసరాల్లో సంబరాలు జరుపుకున్నారు. వ్యాపారస్తుల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు.

# 11వ వార్డ్ అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు అందుబాటు లో ఉండి సేవలు అందిస్తా

**)డిసెంబర్ 20, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 11 వ వార్డు సభ్యురాలిగా ఎల్కుమలే యువరాజ్ ఘన విజయం సాధించి 11వ వార్డ్ మెంబర్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 11వ వార్డు ప్రజలకు సేవలు చేసే అవకాశాన్ని కల్పించారని అన్నారు.11వ వార్డ్ సభ్యురాలు ఎల్కుమలే కల్పన యువరాజ్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన సిర్పూర్ (టి) గ్రామ 11వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు అండగా తోడుగా ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని,డ్రైనేజీల సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.పిసి రోడ్ నిర్మిస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.



# క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ లతో కలిసి తహసిల్దార్లు, చర్చ్ ల ఫాదర్లు, సంబంధిత శాఖల అధికారులతో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన క్రిస్మస్ వేడుకలను శాంతియుత వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రిజిస్టర్డ్ చర్చ్ కు సున్నం, విద్యుత్ దీపాల కొరకు 30 వేల రూపాయలను అందిస్తుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో కాగజ్ నగర్, కౌటాల, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఆసిఫాబాద్, రెబ్బెన లలో 4 చోట్ల వేడుకలను నిర్వహించేందుకు 4 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఈ నీతులను సంబంధిత తహసీల్దారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో ఆసిఫాబాద్, రెబ్బెన, కాగజ్ నగర్, కౌటాల తహసీల్దారు, చర్చ్ ల ఫాదర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ప్రశాంతత: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ

**వాంకిడి డిసెంబర్ 20( ప్రజా జ్యోతి):** వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగరాజ్ భీమన్న దేవర భీమన్న జాతర మహోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలకు వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, నిర్వాహకులు హృదయపూర్వకంగా స్వాగతం పొందారు. కబడ్డీ పోటీల్లో విజేత జట్లకు చౌపన్ గూడ గ్రామ సర్పంచ్ దుర్వ జైనుబాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ, పిపర్ గొంది సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలి. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత మాత్రమే కాదు, శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయి” అని తెలిపారు.



## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం బడ్జెట్ ను కేటాయింపు

**మంచిర్యాల, 20,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు -2025 ను పురస్కరించుకొని ఈనెల 23న సింగరేణి వ్యాప్తంగా ఉత్సవాలను సింగరేణిలోని 15 ప్రాంతాల్లో అత్యంత వైభవంగా నిర్వహించడానికి సింగరేణి యాజమాన్యం ఒక వైపు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. సింగరేణిలోని అన్ని ప్రాంతాల్లో వివిధ శాఖల వారీగా ఏరియా జనరల్ మేనేజర్లు సమావేశాలను నిర్వహిస్తున్నారు . సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి వారికి కేటాయించిన పనులను పూర్తి చేయడానికి ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఇందులో సింగరేణి కార్మికులతో పాటు, వారి కుటుంబాలు కూడా పాల్గొంటారు కాబట్టి సాంస్కృతిక కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.

**వేడుకలను కేటాయించిన బడ్జెట్ కేటాయింపు వివరాలు ....**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 2025 కు గాను సింగరేణి యాజమాన్యం ఆయా ఏరియాలో ఘనంగా నిర్వహించుకోవడానికి బడ్జెట్ ను కేటాయించింది. ఆ వివరాల ప్రకారం ..కార్పొరేట్ కొత్తగూడెం లో సెంట్రల్ ఫంక్షన్ నిర్వహిస్తున్నందున ఒక లక్ష బడ్జెట్ కేటాయించారు. అదేవిధంగా కొత్తగూడెం, మణుగూరు, భూపాలపల్లి, రామగుండం ఒకటి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలో ఒక్కో ఏరియాకు 60 వేల చొప్పున బడ్జెట్ ను కేటాయించారు. ఇక రామగుండం -2, 3 ఏరియాలకు, ఇదే ఏరియాలోని అడ్రియా ప్రాజెక్టుకు కలిపి ఒక్కో ఏరియాకు 55 వేలు, ఎల్లందు, బెల్లంపల్లి ఏరియాలకు 50 వేలు , కొత్త ఏరియా నైని ప్రాంతానికి 35 వేలు. జైపూర్ ఎస్టిపిపి ప్లాంటుకు 25 వేలు, హైదరాబాదులోని సింగరేణి భవన్ కు 20 వేల వంతున బడ్జెట్ ను కేటాయించారు . మొత్తం సింగరేణి వ్యాప్తంగా కలిపి 8 లక్షల బడ్జెట్ ను సింగరేణి యాజమాన్యం కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

**సింగరేణి కార్మిక సంఘాల ఆగ్రహం...**

కాగా 2025 -సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బడ్జెట్ నిధులను తగ్గించడంపై సింగరేణి కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సింగరేణి యాజమాన్యం నిధులను కేటాయించి అన్ని ఏర్పాటు చేస్తుండగా, సింగరేణి కేటాయించిన బడ్జెట్ పై సింగరేణిలో ఉన్న గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో పాటు, ఇతర కార్మిక సంఘాలు సిఐటియు, బిఎంఎస్, టీబీజీకేఎస్ తదిత కార్మిక సంఘాలు విమర్శలు చేస్తున్నారు. ఈ దఫా వేడుకలకు బడ్జెట్ నిధులను తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ తాజాగా సింగరేణి సిఎండి కి లేఖ రాశారు. సింగరేణి దే అంశం లో ప్రతి సంవత్సరం లాగా ఘనంగా అన్ని ఏరియాలలో నిర్వహించాలని, ఏఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండి కి లేఖ రాసి సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్టు కొరిమి రాజకుమార్ తెలిపారు. సింగరేణిలో సాంప్రదాయంగా వస్తున్న సెలెబ్రేషన్ ను ప్రతి సంవత్సరం లాగా నిర్వహించాలని, ఈ సంవత్సరం బడ్జెట్ తక్కువ కేటాయించడం వలన ఘనంగా జరుపుకోలేమని , ప్రతి సంవత్సరం లాగా ఎక్కువ బడ్జెట్ ను కేటాయించి వేడుకలు నిర్వహించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## డీసీసీ అధ్యక్షురాలిని మర్యాదపూర్వకంగా కలిసిన సహ ఉపాధ్యాయులు:గంగామణి నాగమణి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** ఇటీవలే ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణను గంగామణి నాగమణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న రోజుల్ని గుర్తు చేసుకుంటూ పాత అనుభవాలను ఆత్రం సుగుణతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో గడిపిన రోజులు, ఎదురైన అనుభూతులు, మధురమైన జ్ఞాపకాలను సరదాగా చర్చించడంతో సమావేశం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. విద్యారంగంలో చేసిన సేవలు తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవని ఆత్రం సుగుణ ఈ సందర్భంగా తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ విద్యారంగంపై తనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ భేటీ



స్నేహపూర్వకంగా, సానుకూల వాతావరణంలో ముగిసింది. వారు పేర్కొన్నారు

## బర్రెలు, ఇజ్రాలు అంటూ ఇబ్బందులు ఎస్ వో అరాచకం,మానసిక ఆనందం

**వాంకిడి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వాంకిడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎస్ వో తమను చెప్పుకోలేని బూతులు అంటుందని తీవ్ర అనుచిత వ్యాఖ్యలతో మానసిక వేధింపులకు గురి చేసి ఇబ్బందులు పెడుతుందని ఆరోపిస్తూ విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఆందోళన బాట పట్టారు. రోడ్డు ఎక్కారు. ర్యాలీగా స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తల్లిదండ్రులతో కలిసి మూకుమ్మడిగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఎస్ వో ఇలా మాట్లాడుతున్నారని తెలిపారు. మిమ్మల్ని పెంచే బదులు రెండు బర్రెలను పెంచిన మేలు అంటుందన్నారు.ఇజ్రాలని, బీసీ వాళ్లకు ధీమాక్ లేదని, గరీబ్ వాళ్ళని ఇలా అంటుందని అన్నారు.ఎస్ వో మాకు వద్దంటే....వద్దు....అంటూ విద్యార్థులు నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ రావాలని న్యాయం చేయాలని మంకు పట్టు పట్టారు. న్యాయం చేయాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ వో గతంలో నుంచి తనను..తమ తల్లిదండ్రులను అకారణంగా తీవ్ర పదజాలంతో దూషిస్తోందని విద్యార్థులు తెలిపారు. కోడి గుడ్లు కూడా విద్యార్థులకు ఇవ్వడం లేదని మానసిక క్షోభానికి గురయ్యేలా చేస్తుందన్నారు. పాఠాలు చదవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ వో పై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## విలేకరికి రాజ్యాంగం బహుకరణ.

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రెనికుంట్ల ప్రవీణ్ కుమార్.**



**మందమర్రి, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రెనికుంట్ల ప్రవీణ్ కుమార్ జర్నలిస్ట్ అనిల్ భగత్కు భారత రాజ్యాంగం ఇంగ్లీష్ అనువాద ప్రతిని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ% భగత్ సింగ్ యువజన సంఘం పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ జర్నలిస్టుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న అనిల్ భగత్ సోదరసమానుడని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స్వచ్ఛంద సేవకుడిగా ప్రజాసేవలోకి వచ్చి, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్గా గుర్తింపు పొందడంతో పాటు అనేక అవార్డులు అందుకోవడం గర్వ కారణమన్నారు. పేదరికంలో మగ్గుతున్న ప్రజల సమస్యలనే తన సమస్యలుగా భావిస్తూ, ప్రజల కోసం నిరంతరం పరితపిస్తున్న అనిల్ భగత్ రాసే వార్తలకు ప్రజలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధుల వరకూ మంచి ఆదరణ ఉందని తెలిపారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్ప్రెషన్ను కాపాడే పత్రికా విలేకరులు రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలా ఉంటే అది వారి వృత్తికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఎంతో మేలు చేస్తుందని రెనికుంట్ల ప్రవీణ్ కుమార్ అన్నారు.

## జంగుబాయి ఉత్సవాలకు జిల్లా ఎస్పీ ఆహ్వానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోట పరందోళి గ్రామంలోని జంగుబాయి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జంగుబాయి ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగుబాయి దేవస్థానం నిర్వహణ కమిటీ పెద్దలతో కలిసి జిల్లా ఎస్పీని కలిసిన సుగుణక్క, ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ సహకారం అత్యంత అవసరమని చెప్పారు. కమిటీ సభ్యులు ఈ ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చెప్పినట్లు, జంగుబాయి దేవస్థానం ఉత్సవాలు ఆదివాసీ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయి. జిల్లా ఎస్పీ పాల్గొనడం వల్ల భక్తులకు మరింత ఉత్సాహం కలుగుతుందని ఆత్రం సుగుణక్క అన్నారు. కార్యక్రమంలో జంగుబాయి దేవస్థానం అధ్యక్షులు మరప బాజీరావు, చైర్మన్ సలాం శ్యామ్ రావు, మరప కోసు పటేల్, మరప ఇస్రు పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెందూర్ సుధాకర్, సుజాయిత్ ఖాన్, గోగర్ల బాలాజీ, పలువురు ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.



# సింగరేణి లో కొంతమంది అధికారుల కారణంగా సింగరేణి కీర్తి, ప్రతిష్టలు దెబ్బ తింటున్నాయి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



మంచిర్యాల, 20,డిసెంబర్, (ప్రజాజ్యోతి): సింగరేణిలో కొంతమంది అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో సింగరేణి సంస్థ కీర్తి, ప్రతిష్టలు దెబ్బతింటున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య విమర్శించారు . ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, రిటైర్డ్ అయిన కార్మికులకు లాభాల వాటా, అలాగే పిఎల్ఆర్ అనగా దీపావళి బోనస్ లను ఇవ్వటానికి రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేయాలని నిబంధన ఇదివరకు గతంలో ఎప్పుడు సింగరేణిలో లేదన్నారు. రిటైర్డ్ అయిన కార్మికుడు క్వార్టర్ ఖాళీ చేయకపోతే ఒక గ్రాట్యూటీ చెల్లింపును మాత్రమే ఇదివరకు ఆపేవారని తెలిపారు. ప్రస్తుతం అధికారులు అనుచరిస్తున్న వ్యవహార శైలిని చూస్తే కొత్త నిబంధనల పేరిట రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్ లను చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు . రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే చెల్లిస్తామని యాజమాన్యం తరపున అధికారులు చెప్పడాన్ని ఏఐటీయూసీ సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ నిధులు ( రూపాయలు) గవర్నమెంట్ కు కోట్లల్లో ఇస్తున్నారని, విద్యుత్ సంస్థల నుంచి సింగరేణి సంస్థకు రావలసిన 40 వేల కోట్లకు పైగా బకాయిలను సంస్థకి వచ్చే నిధులను మాత్రం రాబట్టడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు . సింగరేణి సంస్థ లేని జిల్లాలో కోట్లల్లో సింగరేణి నిదులను ఖర్చు పెడుతున్నారని , సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న పండగ అది కార్మికులు ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో వారి వారి ఏరియాలలో సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలలో ఘనంగా జరుపుకుంటారని, కాకపోతే ఈ సంవత్సరం సింగరేణి అవతరణ దినోత్సవ పండుగకి మాత్రం సంస్థలో పైసలు లేవని ఏరియా జిఎం కార్యాలయంలో మాత్రమే సింగరేణి సంస్థ అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని కావాలని తక్కువ బడ్జెట్ ను కేటాయించి కొంతమంది అధికారులు కావాలని కార్మికులలో రెచ్చగొట్టే పద్ధతి చేస్తున్నారని తెలిపారు . సంస్థ భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి కొంతమంది అధికారులు పూనుకున్నారని ,భవిష్యత్తులో అలాంటి అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఏఐటీయూసీగా ఈ బడ్జెట్ తగ్గింపు ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు.

# ప్రజలచే ఎన్నికైన మొట్లగూడ దిగిడా,రాంపూర్ గ్రామసర్పంచ్ లు కనక శకుంతలా,కొరారి రాజలింగు,బిక్కామయ్యలను

ఖడిసెంబర్ 20,సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని దహేగాం మండలం మొట్లగూడ, రాంపూర్,దిగడ గ్రామ పంచాయ తీల సర్పంచ్లు గా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు దారులుగా స్థానిక సం స్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థు లుగా పోటీ చేసి విజయం సాధిం చి మూడు గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలు కైవాసం చేసుకున్నారు.అట్టి సందర్భంలో ఈ మూడు గ్రామాల సర్పంచ్ లైన కనక శకుంతలా రమేష్, కొరారి రాజలింగు,బిక్కామయ్య లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ స్వీట్లు తినిపించి పూల దండలతో సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఓట్లు వేసి గెలిపించిన మొట్లగూడ దిగాడ, రాంపూర్ గ్రామల ప్రజల కు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్లు కనక శకుంతలా రమేష్, బిక్కామయ్య, కొరారి రాజలింగు మాట్లాడుతూ తమ గ్రామల రూపురేఖలు మారుస్తామని అన్నారు.గ్రామ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా సేవలు అందించి ఓట్లువేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.గ్రామ ప్రజలకు మనస్పూర్తిగా కృతజ్ఞత లు తెలిపారు.మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించి సేవలు చెయ దానికి అవకాశం కల్పించారని అన్నారు.వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజలకు అం దగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అన్నారు.గ్రామ ప్రజల అన్ని రకాల సమస్యలతో పాటు నిరు పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్ లాంటి అన్ని ప్రభుత్వ పథకాలు అందించేటట్లు కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు వేస్తామని డ్రైనేజీల సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. అన్ని వార్డులో సిసి రోడ్లు నిర్మిస్తామని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పి స్తామని అన్నారు.దాంతో పాటు పింఛన్లు, లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అభివృద్ధి చేయడానికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని గ్రామ అభివృద్ధి చేయడానికి శక్తి వంచనగా పనిచేసి గ్రామ అభివృద్దే ముఖ్య ధ్యేయంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా బాధ్యతతో ప్రజలకు అండగా ఉండి సేవలు అందించి ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.











# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు మాజీ డీసీసీ అధ్యక్షులు సన్మానం

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండల అంకుసాపూర్ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ టెకం గంగారాం, ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి బాయి, మరియు వార్డు సభ్యులు సోంబాయి, కనక మోతీరామ్, కుడిమేత విమల బాయి, వెడ్మ సోములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మసదే చరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. స్థానిక రాజకీయ వర్గాల ప్రకారం, ఈ ఘన సన్మానం పంచాయతీ నేతలకు మంచి ప్రోత్సాహాన్ని అందించిందని పేర్కొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలి సమక్షంలో కానర్ గాం సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక




వాంకిడి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): వాంకిడి మండలం కనార్ ఘాం గ్రామ సర్పంచ్ కొట్నాక భీంరావ్, ఉప సర్పంచ్ దుర్గం జీవన్ తో పాటు పలువురు వార్డు సభ్యులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చేరారు. శుక్రవారం రాత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై, చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీకి ఆహ్వానించారు. తదనంతరం సర్పంచ్ కొట్నాక భీంరావ్, ఉప సర్పంచ్ జీవన్ తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో పార్టీ కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగినందున గ్రామస్థాయి నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, సీనియర్ నాయకులు గంగారం మెంగజీ, ఉప సర్పంచ్ విజయ్, గ్రామ పటేల్ శ్యాంసుందర్, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 58 నుండి 60 సర్పంచ్ స్థానాలు గెలుపొం దాం.3 మేజర్ గ్రామపంచా యతీలు బిజెపి కైవాసం







**డిసెంబర్ 20, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సిర్పూర్ (టి)మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఓడ్డెట్టి నాగమణి నానయ్య, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, పారిగావ్ సర్పంచ్ చన్నపూరే రాజాక్క,వార్డ్ సభ్యుల తో కలిసి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ,,జిల్లాలు 58 నుండి 60 సర్పంచ్ స్థానాలు గెలుపొంద దం సంతోషకరమని అన్నారు. బిజెపి పార్టీ జిల్లా నాయకత్వం, గాని,ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు గాని ప్రధాని మోదీపై ఉన్న విశ్వాసంతో భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రధాని చేపట్టే కార్యక్రమాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఓటరు మహా శ్రేయులు తమ అమూల్యమైన ఓటును బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను వేసి గెలిపించడం శుభ పరిణామం అని అన్నారు. అదేవిధంగా సిర్పూర్(టి) పెంచికల్పేట్, దహేగావ్ మేజర్ గ్రామపంచాయతీలను బిజెపి కైవాసం చేసుకోవడం జరిగిందని అన్నారు. యువ నాయకులైన సిర్పూర్(టి) శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు ఏ కార్యక్రమం అయినా దూర దృష్టితో తాలూకా సర్వతో ముఖ అభివృద్ధిగా పని చేస్తూ కార్యక ర్తలను ఏకం చేస్తూ గెలిపించడం జరిగిందని అన్నారు. చాలా చోట్ల స్వల్ప తేడాతో కొన్ని స్థానాలు ఓడిపోవడం జరిగిందని, రానున్న రోజుల్లో అన్ని స్థానాలు గెలవడా నికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలవడానికి బిజెపి పార్టీ కంకణం పెట్టుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓడ్డేటి నానయ్య పారిగావ్ సర్పంచ్ చన్నపూరే రాజాక్క, సిర్పూర్(టి) ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్,వార్డ్ మెంబర్ సాయి, నాయకులు కిరిమరి శ్యామ్ రావు వివిధ వార్డుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాబాపూర్ సర్పంచ్ సత్రవేణి రాజన్నకు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** బాబాపూర్ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సత్రవేణి రాజన్నను ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే సక్కు మరియు స్థానిక రాజకీయ వర్గాలు శుభాకాంక్షలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మసదే చరణ్, కాంగ్రెస్ నాయకులు బాధవత్ ఇందులాల్ నాయక్, నిమ్మల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, చునర్కర్ వాసుదేవ్, బాధవత్ శివ ప్రసాద్ నాయక్, గోపాల్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కూడా సన్నిహితంగా హాజరయ్యారు. స్థానిక రాజకీయ వర్గాల ప్రకారం, ఈ ఘన సన్మానం సర్పంచ్ సత్రవేణి రాజన్నకు మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొంటున్నారు.

# సిర్పూర్(టి)14వ వార్డ్ సభ్యురాలిగా దీపా సర్కార్ వార్డ్ అభివృద్దే ముఖ్య దేయం గా పనిచేస్తా



**డిసెంబర్ 20, సిర్పూర్ (టి) నియోజకవర్గం స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని బెంగాలీ క్యాంప్ 14వ వార్డు సభ్యురాలిగా దీపా సర్కార్ ఘనవిజయం సాధించి 14వ వార్డ్ మెంబర్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 14వ వార్డ్ ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని అన్నారు. బెంగాలీ క్యాంప్ 14వ వార్డ్ సభ్యురాలు దీప సర్కార్ మాట్లాడుతూ.. నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు .వార్డుల్లో స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని, డ్రైనేజీల సమస్యను పరిష్కరించి పిసి రోడ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు,లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 14వ వార్డును అభివృద్ధి చేయడా నికి శక్తి వంచనగా పని చేసి పార దర్శకతతో,జవాబుదారీతనంతో నిస్వార్థంగా అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు అందిస్తానని అన్నారు.ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చు కుంటానని అన్నారు.

# ఓట్లు వేసి వార్డు సభ్యుడిగా మెజార్టీతో ఎన్నుకున్న ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు



**డిసెంబర్ 20, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 13 7వ వార్డు దుబ్బగూడా వార్డ్ సభ్యుడిగా థోర్ తిరుపతి ఘనవిజయం సాధించి 13వ వార్డులో సభ్యుడి స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.అనంతరం వారు గెలిపించిన 13వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి వార్డు ప్రజలకు సేవలు చేసే సౌభాగ్యం కల్పించారని అన్నారు.అనంతరం 13వ వార్డ్ మెంబర్ థోర్ తిరుపతి మాట్లాడు తు నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన 13వ వార్డు ప్రజలకు అండగా తోడుగా, ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు చేస్తానని అన్నారు 13వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని అన్నారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తానని అన్నారు.పిసి రోడ్ నిర్మించి అన్ని రకాల సౌకర్యం కల్పిస్తానని అన్నారు. దాంతోపాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా నని అన్నారు.ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 13వ వార్డును అభివృద్ధి చేయడానికి శక్తి వంచనగా పని చేసి పార దర్శకతతో,జవాబుదారీతనంతో నిస్వార్థంగా వార్డు అభివృద్దే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు.ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చు కుంటానని అన్నారు.

# సిర్పూర్(టి)గ్రామ గోవిందుపూర్ 10వ వార్డ్ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తా



**డిసెంబర్ 20, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందుపూర్ 10వ వార్డు సభ్యుని స్థానానికి పోటీ చేసిన తోర్ గణేష్ అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఘన విజయం సాధించి 10వ మెంబర్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.అనంతరం వారు గెలిపించిన 10వ వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించి 10వ వార్డుకు సేవలు చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు 10వ వార్డ్ సభ్యుడు తోర్ గణేష్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన గోవిందుపూర్ 10 వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం సేవలు చేస్తున్నానని అన్నారు. పేద ప్రజలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్య తరగతి వారికి ధైర్యంగా, ఉంటానని అన్నారు.వార్డు సమస్యలతో పాటు మండల సమస్యలను కూడా అనునిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నానని అన్నారు. .10వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీల సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.పిసి రోడ్ నిర్మిస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి పరిష్కరిస్తానని అన్నారు.5వ వార్డ్ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 10వ వార్డుకు అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందు ఉంటా నని అన్నారు.శక్తి వంచనగా పని చేసి అభివృద్దే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. గోవిందుపూర్ 10వవార్డ్ మెంబర్ తోర్ గణేష్ అన్నారు.